


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం | 27 జులై 2025 | పేజీలు 8






# తెలుగోడి ఆరాధ్యదైవం ఎన్టీఆర్

తరాలు మారిన పేదల గుండెల్లో చెరగని ముద్ర

అన్న గారి స్ఫూర్తితో రాష్ట్రంలో చంద్రన్న సుపరిపాలన

అట్టహాసంగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవం

తరలివచ్చిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు

ఇన్‌ఛార్జి ఎరిక్షన్ సారథ్యంలో అతిథులకు గజమాలతో ఘన స్వాగతం

రోడ్‌షోతో పెదదోర్నాల పట్టణం జనసద్రం

ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు ఆనం, గొట్టిపాటి, స్వామి, సుభాష్, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్

2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

6 లో...








# ఎరిక్షనే మీ నాయకుడు

ముసుగుతో వచ్చిన వారంతా వెన్నుపోటుదారులే

ఎర్రగొండపాలెం అసమ్మతివర్గంపై మంత్రి ఆనం ఘాటు వ్యాఖ్యలు

కార్యక్రమాలకు రాకపోతే మిమ్మల్ని పార్టీ దుర్మార్గులుగా గుర్తిస్తుంది

ఎరిక్షన్ వెంటే నడవండి.. అదే నిజమైన ఆత్మగౌరవం

సభా వేదికపై మంత్రి వ్యాఖ్యలతో హోరెత్తిన నినాదాలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

దివంగత మహానేత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సందర్భంగా జరిగిన సభ... కానీ వేదికపై పరిస్థితి ఒక్కసారిగా రగిలిపోయింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగం ఆరంభించిన పది నిమిషాల తర్వాతే వందలాది మంది కార్యకర్తలు ఎరిక్షన్‌బాబుకి జై టీడీపీకి నిజమైన బలం ఎరిక్షన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. కారణం మంత్రి ఆనం మంటలు అంటించిన మాటలు. శనివారం దోర్నాలలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణలో ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెంలో నాయకుడు ఒక్కరే ఎరిక్షన్‌బాబు. ఆయన పక్కన మేమంతా ఉన్నాం. ముసుగులతో వచ్చే వాళ్లు ఎవరికైనా అవసరం లేదు. వాళ్లను ప్రజలు గెలిపించరు చరిత్ర గెలిపించదని గర్జించారు మంత్రి. కార్యక్రమాల్లో పాల్గొన లేని వాళ్లకు పార్టీ అవసరం లేదు. వాళ్లు నమ్మక ద్రోహులు. పార్టీకి వెన్నుపోటు పొడిచే వాళ్లను ఎత్తిపెట్టి తిరగలేం అని స్పష్టం చేశారు. అయన ఒక్క మాట సభ మొత్తాన్నే ఉరుకులు పరుగులు పెట్టించింది. వేదిక దద్దరిల్లిపోయేలా నినాదాలు చేశారు. ఈ సభలో జరిగిన పరిణామాలే ఇప్పుడు ఎర్రగొండపాలెం తెదేపా రాజకీయం మార్గాన్ని

మిగతా 6లో

# పి4ను బాధ్యతగా తీసుకోవాలి

పేదరిక నిర్మూలనే సిఎం చంద్రబాబు లక్ష్యం

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

బంగారు కుటుంబాలకు 'మార్గదర్శకులు'గా నిలవాలి

జిల్లా స్థాయి అధికారుల సమీక్షలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్

మార్కాపురం, మేజర్‌న్యూస్ : పేదరికం లేని సమాజాన్ని రూపొందించటమే లక్ష్యంగా పి4ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రవేశ పెట్టారని రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంపై శనివారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాలులో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎంపి



మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పలువురు శాసన సభ్యులు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లాన్‌లో పది సూత్రాలు ఉన్నాయన్నారు. వీటిలో పేదరిక నిర్మూలన కూడా ఒకటి అని చెప్పారు. పి4 ద్వారా పేదరికం లేని సమాజం ఆవిష్కృతం కావాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలో అభివృద్ధిపరంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20 శాతం కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని

మిగతా 8లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పుట్టంరాజు దంపతులకు అభినందనలు,సత్కారం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి వాసి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సతీమణి శైలజ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని, సింగరకొండ నిత్య అన్నదాన బ్రాహ్మణ సత్రానికి రూ. 5,500 విరాళంగా అందజేశారు. ఆత్మీయతతో కూడిన ఈ సత్కార్యాన్ని గుర్తిస్తూ, ఆదిపూడి మోహనరావు (అధ్యక్షుడు), ధేనువకొండ సుబ్బారావు (కోశాధికారి), పుట్టంరాజు రామకృష్ణ, గాదె సత్యనారాయణ తదితరులు పుట్టంరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు, "ఈ విరాళం వారి సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది," అని హర్షం వ్యక్తం చేశారు. సింగరకొండ ప్రాచీన ఆంజనేయక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ స్థాపించబడిన సింగరకొండ నిత్య అన్నదాన బ్రాహ్మణ సత్రం ద్వారా యాత్రికులకు నిత్యం అన్నదానం నిర్వహించబడుతోంది. ముఖ్యంగా బ్రాహ్మణ యాత్రికుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న ఈ సంస్థ, వివాహాది శుభకార్యక్రమాలు నిర్వహించుకొనుటకు కూడా సదుపాయాలను కల్పిస్తున్నదని అధ్యక్షులు ఆదిపూడి మోహనరావు తెలిపారు.



## జడ్పీ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఆధునీకరణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా సైన్స్ ల్యాబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి శనివారం ప్రారంభోత్సవం చేసినట్లుపాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు, బేబీ,శ్రీనివాస రావు,కిషోర్‌లు తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూసైన్స్ ల్యాబ్ విద్యార్థిని, విద్యార్థులను భావిశాస్త్ర వేత్తలుగా తయారు చేయడానికి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని ఆలవరచు కోవడానికి దోహదం చేస్తుందని అన్నారు."ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్,ఎస్టేట్ బాబు, శివరామకృష్ణ,వెంకటస్వామి. తదితరులున్నారు.



## సమాజ సేవలో ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాథపురం ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, కసెట్టి జగన్ బాబు సమాజసేవలో ముందుండే ప్రధానోపాధ్యాయుడు, మార్కాపురం లైన్స్ క్లబ్ డైరెక్టర్ జగన్ ఈరోజు తాను పనిచేస్తున్న జగన్నాథపురం ఎంపీపీ ఎస్ లో విద్యార్థుల అభ్యున్నతి కోసం తన సొంత నిధులు 4500 రూపాయలు వెచ్చించి ప్రతి విద్యార్థికి టై, ఎగ్జామ్ పాడ్ ,కాపీ రైటింగ్ బుక్స్,నోట్ బుక్స్,పెన్సిల్స్, స్లేట్స్ అందించడం జరిగింది. విద్యలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారందరికీ తెలుగు, ఇంగ్లీష్ కాపీ రైటింగ్ బుక్స్ దానితోపాటు ఎక్సామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఇచ్చిన షూస్, యూనిఫామ్, బెల్ట్‌తో పాటు అందరికీ తన సొంత డబ్బుతో "టై " లు అందించడం జరిగింది. జగన్ ఏ స్కూల్లో పనిచేస్తున్న ఆ స్కూలు అభివృద్ధికి తన సొంత నిధులతో పూర్తిగా అభివృద్ధి చేయడం అలవాటుగా చేసుకున్నారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ గ్రామస్తుల మన్ననలనుపొందుతున్న జగన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ తంగిరాల అనిల్ కుమార్ మాట్లాడుతూ జగన్ సార్ స్కూల్స్ అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజలకు అన్నదానం చేసే వెలుగొండ సత్రానికి అధ్యక్షుడుగా, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న జగన్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఎం.అనూష, గ్రామ ప్రజలు ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ బాబును అభినందించారు.

# అమరవీరులకు నివాళులర్పించిన తాండ్ర







బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బాపట్ల మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్గిల్ విజయోత్సవ వేడుకలలో పాల్గొని, భారతీయులు అందరికీ కార్గిల్ విజయ్ దివస్ శుభా కాంక్షలు తెలియ జేసి, కార్గిల్ అమర వీరులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షు లు తాండ్ర సాంబశివరావు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,1999 వ సంవత్సరంలో పాకిస్తాన్ ఆర్మీ దుర్మార్గంగా ఆక్రమించుకున్న భారతదేశ భూభాగాన్ని వీరోచితంగా పోరాడి వందల మంది సైనికులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి, వేల మంది పాకిస్తానీయులను మట్టుబెట్టి కార్గిల్ కొండ ప్రాంతంలోని మన భూభాగాన్ని తిరిగి కైవసం చేసుకున్న రోజును (26 జులై 1999) దేశ వ్యాప్తం గా కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటారు అని తెలియ జేశారు. కార్గిల్ అమర వీరులకు ఘనమైన నివాళులు, జోహార్లు అర్పించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ అసువులు బాసిన బాపట్ల జిల్లా చందోలు గ్రామానికి చెందిన మొహమ్మద్ హాజీ బాషా, నిజాంపట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలిల చిత్ర పటాలకు పూలమాలలతో ప్రత్యేకమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## గర్భిణీకు పౌష్టికాహారం పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ డిస్ట్రిక్ట్ కేబినెట్ సభ్యుడు చిన్ని మురళీకృష్ణ ఆర్థిక సౌజన్యంతో గాజులపాలెం ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అవేర్నెస్ కార్యక్రమం క్రింద గర్భిణి స్త్రీలకి పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ డాక్టర్ గొట్టిపాటి జయసింహ, జిల్లా కో లొకేటెడ్ అధికారి మనోజ్ కుమార్, మరియు సిడిపిఓ, కృష్ణకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే బిడ్డ పుట్టేటప్పుడు, పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన నీరు, ఆహారం, మందులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అన్ని విషయాల మీద డాక్టర్‌లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ చామర్తి గురుశేఖర్, మెటర్నల్ హెల్త్ చైల్డ్ డైరెక్టర్ నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, డాక్టర్ ఉబ్బా దేవపాలన, మలాది శ్రీనివాసరావు, అన్నంగి సుబ్బారావు, గూడా లక్ష్మారెడ్డి, పవన్ కుమార్, అంజాద్ భాషా, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్స్, ఏఎన్ఎం లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 90 మంది గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పౌష్టికాహార ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం దాత చిన్ని మురళీ కృష్ణ, వసంత లక్ష్మి దంపతులను, సీడీపీఓ కృష్ణ కుమారి నీ రోటరీ సభ్యులు సన్మానించారు.

## మాదకద్రవ్యాల వినియోగంతో సమాజానికి చేటు




పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి ఎంతో చేటని బాపట్ల జిల్లా ప్రొబిషన్ , ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కమిటీ ఆఫ్ ఆల్కహాల్ అవేర్నెస్, రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమములో భాగంగా బాపట్ల డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి శనివారం మండలం లోని ఖాజీపాలెం గ్రామంలో గల కె.వి.ఆర్, ఎం కె ఆర్ కళాశాలలో కేర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి చేటని ఆల్కహాల్, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు వ్యక్తులపై కాకుండా కుటుంబం పైన,సమాజం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. వాటిని సేవించడం వల్ల కలిగే నష్టాలు తదుపరి పర్యవసానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, రాజా దేబోర, (డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్), డాక్టర్ పి.సందీప్ (సైకియాట్రిస్ట్), పి.శ్రీమన్నారాయణ, ఎన్జీవో స్టూడెంట్స్ ఫోరం సైకాలజిస్ట్, పి.శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్, రాజు మంతెన, కళాశాల చైర్మన్ పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు అమ్మరాదు



రేపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు లను ప్రజలు ఉపయోగించవద్దని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు. శనివారం పట్టణంలోని పలు షాపులను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ అమ్ముతున్న యజమానులకు అపరాధ రుసుములు విధించి ప్లాస్టిక్ వస్తువు లను సీజ్ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కూరగాయలు, పండ్లు కొనడానికి వెళ్ళేటప్పుడు గుడ్డ, జనపనార వంటి సంచులు తీసుకెళ్లాలని, మటన్, చికెన్, చేపలు కొనేటప్పుడు స్టీల్ బాక్స్ లను తీసుకెళ్లి, ప్రజారోగ్యాన్ని కాపాడుకోవాలని మునిసిపల్ అధికారులు తెలియచేశారు. సదరు ప్లాస్టిక్ వస్తువులను వ్యాపారస్తులు కూడా విక్రయించరాదని అట్లు విక్రయించినట్లయితే, సదరు ప్లాస్టిక్ వస్తువు లను సీజ్ చేసి అపరాధ రుసుములు వసూలు చేయటం జరుగుతుందని కమీషనర్ హెచ్చరించారు. శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పడమటివారి పాలెం గ్రామానికి చెందిన ఇరు వురు మురాల మారయ్య బాబు, పడమట వెంకట నాగ కృష్ణ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచు కున్నారు. చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో మురాల మారయ్య కు రూ 1,40,000 లు పడమటి వెంకట నాగ కృష్ణ కు రూ 43,795 లు,మొత్తం రూ 1,83,795 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు శనివారం అందించారు.



## ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాటం చేసిన యోధుడు ప్రగడ కోటయ్య అని జిల్లా మాజీ ఆప్కో డైరెక్టర్, ఆరుంబాకా సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. దివి రాంబాబు ఆధ్వర్యంలో శనివారం ఆయన కార్యాలయం వద్ద ప్రగడ కోటయ్య 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి రాజేంద్ర సొసైటీ అధ్యక్షులు దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, అందే సాంబశివరావు, పెనుమర్తి రత్తయ్య, విన్నకోటి రామారావు, ఓరుగంటి శివ నాగేంద్రం, కందుల నాగేశ్వరరావు, దివి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేపల్లిలో శ్రావణ మాస పూజలు



నగరం, మేజర్‌న్యూస్: పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని జిల్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో అర్చకులు శానం సౌభాగ్యరావు, ఆలయ కమిటీ సభ్యులు యల్లాప్రగడ సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్వర్ణయుగ సుపరిపాలన

**టిడిపి యువనేత బోయిన రాయుడు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి సంక్షేమ ప్రభుత్వం రాష్ట్రప్రజలకు స్వర్ణయుగ సుపరిపాలన అందిస్తున్నట్లు టిడిపి యువనేత బోయిన రాయుడు, పలువురు నాయకులు అన్నారు. టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సారధ్యంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక



సందుగడ్డ, మెయిన్ పాఠశాల,పట్టణంలో పలు వీదుల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలు తదితర అంశాలపై ముద్రించిన కరపత్రాలు ప్రజలకు అందించి కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి వివరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తూ సంవత్సర పరిపాలనలో రాష్ట్ర ప్రజలు హర్షించేలా సుపరిపాలన అందిస్తున్నట్లు రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంతో సాధ్యమని నిరూపించినట్లు పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు, తోట మహేంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# బాక్సు తెచ్చుకుంటే కిలో మటన్‌కు రూ.10లు తగ్గింపు: కమిషనర్






కనిగిరి, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చేసేందుకు మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి వినూత్న రీతిలో శ్రీకారం చుట్టారు. శనివారం కనిగిరి పట్టణంలో ఎంఎస్ఆర్ రోడ్డు, ఒంగోలు బస్టాండ్, తీగల్లగొంది తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. చికెన్, మటన్ షాపుల యజమానులతో మాట్లాడి కవర్లు లేకుండా టిఫిన్ బాక్స్‌లు తెచ్చుకున్న వారికి కేజి చికెన్ రూ.5లు, మటన్ రూ.10లు తగ్గిస్తున్నట్లు బోర్డులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే నష్టాలను ప్రతిరోజూ మునిసిపల్, సచివాలయ సిబ్బంది ద్వారా దుకాణదారులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. దొరువు, మంచినీటి ట్యాంక్ వద్ద చెత్త, కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లించి, దోమల నివారణ కొరకు ఎబెట్ పిచికారి చేయించారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చెత్త రహిత పట్టణాలలో ప్రకాశం జిల్లాలో కనిగిరి మున్సిపాలిటీ మొదటి స్థానం, రాష్ట్రంలో 18వ స్థానం సాధించిందని మునిసిపల్ కమీషనర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిల్లాలో ప్రదమ ర్యాంకు వచ్చేందుకు కృషి చేసిన మునిసిపల్, సచివాలయ సిబ్బందికు కృతజ్ఞతలు తెలిపారు. కమీషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భైరవకోనలో విద్యార్థుల సందడి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం పామూరు వెంగమాంబ జూనియర్ కళాశాల విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం త్రిముఖదుర్గ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు విద్యార్థులకు భైరవకోన విశిష్టత చరిత్రను వివరించారు. అనంతరం భైరవకోన పరిసరాలను విద్యార్థులు వీక్షించి సందడి చేయగా భారీగా విద్యార్థులు పాల్గొనడంతో భైరవకోన కోలాహలంగా మారింది. విద్యార్థులకు అవసరమైన వసతులను దేవస్థానం సిబ్బంది కల్పించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్‌ను సత్కరించిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సయ్యద్ ఇమాంస ను శనివారం ఆయన కార్యాలయంలో టిడిపి నాయకులు ఆవులూరి కోటప్ప నాయుడు, ఓబయ్య, పోలుదాసు బ్రహ్మయ్య, తిరుమలశెట్టి వెంకటేష్, గుడిపాటి రవి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలలు వేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# శ్రీవందనం జడ్పీ పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ




మార్టూరు, మేజర్‌న్యూస్: చిమ్మిరిబండ గ్రామంలోనే శ్రీ వందనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరనారాయణ ఆర్థికసహకారంతో స్కూల్ కి అవసరమైన రూ.30వేలు విలువ కలిగిన కంప్యూటర్ బహుకరించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భవిష్యత్తు భారతం కోసం అహర్నిశలు పనిచేస్తూ ఉన్న వీరనారాయణకి రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు, స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్బంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కోశాధికారి జి.రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెనాగేశ్వరరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వీరనారాయణని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, రోటరీ సభ్యులు శ్రీనివాసరావు, అంకయ్య పాల్గొన్నారు.

# కోటమ్మ కన్నుమూత

**– బొల్లా మాల్యాద్రి కుటుంబానికి కుటుంబ సభ్యుడిలా ఉన్న కోటిరెడ్డికి తల్లిని కోల్పోయిన బాధ కలచివేసింది**

**– మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఘన నివాళి**

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు యిర్రి కోటిరెడ్డి తల్లి కోటమ్మ (80) శనివారం ఉదయం తన నివాసంలో కన్నుమూశారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన పామూరులో టిడిపి కార్యకర్తలకు ఆమె ఓ తల్లివైభవంగా నిలిచారు. పార్టీ కార్యకర్తల్లో తల్లిగా నిలిచిన కోటమ్మ కోటమ్మ సాధారణ గృహిణి అయినా టిడిపి పార్టీ పట్ల ఆమెకు ఉన్న అను రాగం అందరికీ తెలిసిందే. ఆమె బిడ్డ కోటిరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు స్వర్గీయ బొల్లా మల్యాద్రిచౌదరి కుటుంబంతో కుటుంబ సభ్య డిలా మమేకమై పామూరు రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. అలాంటి కోటిరెడ్డికి తల్లిని కోల్పోవడం అతని వ్యక్తిగత విషాదమే కాదు పార్టీ శ్రేణులకు కూడా తల్లిని కోల్పోయి నట్టే అని పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు కోటిరెడ్డి నివాసానికి వెళ్లి కోటమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటమ్మ మాకు తల్లిలా ఉన్నారు. కోటిరెడ్డి మాల్యాద్రి ఇంట్లో కుటుంబ సభ్యుడిలా జీవించేవారు. ఈతల్లిని కోల్పోవడం మా అందరికీ బాధాకరం. కుటుంబానికి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా నని పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) పాల్గొని భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.





# మోడల్ స్కూల్‌లో కార్గిల్ విజయ్‌దివస్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మోడల్ స్కూల్‌లో శనివారం కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవాన్ని నిర్వహించారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ ఆక్రమణ దళాలను ఎదుర్కొని సాధించిన మహా విజయాన్ని గుర్తు చేసుకోవడం కోసం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు సెల్యూట్ చేశారు. అనంతరం, విద్యార్థులు భారత్ మాతా కి జై,వందే మాతరం అంటూ దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన వీరత్వం, త్యాగం భారత దేశ చరిత్రలో చిరస్మరణీయమని, విద్యార్థులు దేశభక్తి భావాన్ని కలిగి ఉండాలని చెప్పారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి కుటుంబాలకు మనం ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, హరి కృష్ణ, సతీష్, కిషోర్, రఫీ, స్రవంతి, జ్యోతి, మధుమతి, రవి, పాల్, రత్నరాజు, జిలానీ, రుక్సాన, రమేష్ జాన్, సురేష్, రాజకుమారి, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# గర్భిణీలకు రోటరీ అవగాహన సదస్సు




మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామంలోని ఆర్‌జెఎస్‌టి(జనార్ధన్)కాలనీ ఎంపీపీ స్కూల్ ఆవరణలో చుట్టుపక్కల పరిసర ప్రాంత మహిళలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులకు పౌష్టికాహారం ఎలా వాడాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే దానిపై అంగన్వాడి టీచర్ జ్యోతి ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. అంతేగాక రోటరీ డిజిట్నేటెడ్ డే సందర్భంగా పాల్గొన్న 48 మంది స్త్రీలకి పౌష్టిక ఆహారంగా కోడిగుడ్లు, బ్రెడ్లు, అరటి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, షేక్ ఖాజా హుస్సేన్, కొర్రపాటి కాజారావు, రోటరీ సభ్యులు అంకయ్య, శ్రీనివాసరావు, రెహమాన్ పాల్గొన్నారు.

# స్వర్గధామం సందర్శించిన మున్సిపల్ కమిషనర్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రోడ్డులో గల స్వర్గధామం (హిందూ స్మశాన వాటిక)ను మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి స్మశాన వాటికను శనివారం సందర్శించారు. స్వర్గధామంలో జరిగిన అభివృద్ధి, జరగవలసిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకుని మున్సిపాలిటీ నుంచి అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. వారికి కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాణాన్ని చక్కగా చేపట్టినందుకు కమీషనర్ కమిటీ వారిని అభినందించారు.కమిటీ చైర్మన్ దేవకి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శిరుప గోవర్ధన్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి స్మశాన వాటిక అవసరమైన అభివృద్ధి పనులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మానవత కోశాధికారి కెవి రమణారెడ్డి దాతృత్వంతో కట్టించిన వసతి గృహాన్ని చూపించడం జరిగింది. మానవతా బాధ్యులు సోమిశెట్టి శ్రీనివాసులు, చైర్మన్ వాగిచెర్ల వెంకటేశ్వర్లు, తానిగుండాల శ్రీనివాసరెడ్డి, బొగరపు శ్రీనివాస్,శేఖర్, మాంటిసోరి పిచ్చిరెడ్డి, కోమటిగుంట్ల బాబురావు, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. త్వరలో స్వర్గ దామం అన్ని వసతులతో ప్రారంభించడం జరుగుతుందని, ప్రజలు తమ వంతు సహకారాన్నీ అందించాలని కోరారు.

సూర్య www.suryaa.com



# చేనేత ఉద్యమ సూరీడు ప్రగడ కోటయ్య: ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ 'ప్రగడ కోటయ్య' కై దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. శనివారం ప్రజా బంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలో పగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘనా నివాళ్లర్పిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ



పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అబివృద్ధికై గాక రైతాంగ, బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్నిఎమ్మెల్యే కొండయ్య ఈసందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు . స్థాపింపచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీ నవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య, చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. నాటికీ, నేటికీ వ్యక్తిగతం గానూ ,రాజకీయంగానూ అయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ప్రజా బంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## ఆర్థికంగా పైస్థాయిలో ఉన్నవాళ్లు పేదలకు సహాయపడాలి

దర్శి, మేజర్‌న్యూస్: సమాజంలో ఆర్థికంగా పై స్థాయిలో ఉన్నవారు పేదరికంతో బాధపడుతున్న కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి ఆదుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజా భాగస్వామ్యంలో పి4 భాగంగా మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశం దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ తమీమ్ అన్సరియా, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు కలిసి దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.



## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. పట్టణంలోని నారాయణ స్కూల్ లో ఇన్వెస్టర్స్ సెర్మనీ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవడం ముఖ్యమన్నారు దీనికోసం విద్యార్థులు చొరవ తీసుకోవాలని ఇతరులతో సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించడం సాయం చేయడం వంటి లక్షణాలు నేర్చుకోవాలని లీడర్ షిప్ క్వాలిటీస్ మెరుగుపడే విధంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఏజీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పి4పై గ్రామ సభ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్కాపురంలో పి4 గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఎస్‌కే వలి అధ్యక్షత వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్థికంగా ఎదిగిన వారు పేద కుటుంబాలకు తోడ్పాటు ఇవ్వాలని కోరడం జరిగింది పేదవారికి చేయూతనివ్వడం వల్ల పేదరికంలో ఉన్నవారు ఆర్థిక స్థితి పెంచుకోగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, వెలుగు డిఆర్డిఏ ఏపీఎం దేవరాజు, హౌసింగ్ ఏఇ హనుమంతరావు, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, పి4 సర్వే సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి నేత తన్నీరుకు ఎమ్మెల్యే బిఎన్ నివాళులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులో మాజీ జెడ్పిటిసి, టిడిపి నేత తన్నీరు శ్రీనివాసరావు సోదరుడు రామకోటేశ్వరరావుకు శనివారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరావు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకోటేశ్వరావు సతీమణి వెంకటేశ్వరి, సోదరుడు తన్నీరు శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.వి.శ్రీలత, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.గోపి కృష్ణ, మంగమూరు సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణ రావు, సంతనూతలపాడు సిండికేట్ సొసైటీ డైరెక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్బుడి జనార్ధన్, టిడిపి నాయకులు వలేటి



తిరుపతి స్వామి, ఎస్కే నాయబ్, దుంపా సుబ్బారెడ్డి, ఆనాల శ్రీను, షేక్ కాలేషా, కే.ఆంజనేయులు, కొప్పోలు శీను, అద్దేపల్లి కోటంరాజు, నల్లూరి ఝాన్సీ, మద్దిరాల శీను, సుబ్బారావు, ఎస్.ఉమ, కుంచాల మాధవ, భువన్న శీను, తన్నీరు గోపికృష్ణ, జి.నవీన్, పక్కూర్, కే.కోటేశ్వరరావు, తదితరులు రామకోటేశ్వరరావుకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## నిజాంపట్నం హార్బర్‌లో ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని కారణంగా సముద్రంలో వేటచేస్తున్న బోట్లని ఒడ్డుకు చేరేలా సమాచారం అందించినట్లు ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అల్పపీడన ద్రోని కారణంగా సముద్రంలో అల్లలు తాకిడి ఎక్కువై సముద్రం అల్ల కొలోలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిజాంపట్నం హార్బర్ లో ఒకటోవ నెంబర్ ప్రమాద సూచిక ఎగరవేసినట్లు ఆయన చెప్పారు. కొన్ని బోట్లు మాత్రమే హార్బర్ కు చేరుకున్నాయని ఇంకా మరికొన్ని బోట్లు రావాల్సి ఉందని ఆయన తెలియజేశారు.



## పుట్టంరాజు ట్రస్ట్ మైకు సెట్ బహుకరణ

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని యస్.యల్.యన్. గుడిపాడు కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమం శనివారం నిర్వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు రామచంద్రమూర్తి, శైలజ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఈ ట్రస్ట్ వారి తరఫున పాఠశాలకు రూ.7వేలు విలువైన మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా చిన్నారులందరికీ స్వీట్లు పంచడం జరిగింది. గ్రామస్థుల సమక్షంలో ఈ కార్యక్రమం హర్షాతిరేకాల మధ్య నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా యస్.యమ్.సి.ఛైర్మన్ ఆలకుంట శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, ఉపాధ్యాయులు రాజశేఖర్ రావు , లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంలో పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ విద్యార్థుల అభివృద్ధికి మార్గదర్శకాలు అన్నారు. ఈ మార్గదర్శక సేవా భావం మా అందరికి స్ఫూర్తిదాయకం అని ప్రశంసించారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై, శైలజకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,ట్రస్ట్ సేవలను అభినందించారు.

## జగన్ కంటే ఎక్కువ అప్పులు చేస్తున్న చంద్రబాబు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులు చేయటానికి చంద్రబాబు నాయుడు పోటీ పడుతున్నారని వైయస్సార్సీపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి అన్నారు. మండలంలోని గోకరాజు నల్లిబోయిన వారి పాలెం శనివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినాక 40 ఏళ్ల రాజకీయ అనుభవం గల చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయకుండా సంపద సృష్టిస్తాడని ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించారని జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులను తీరుస్తాడని ప్రజలు భావించారన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పు కంటే ఎక్కువ అప్పు చేయడానికి పోటీ పడుతున్నారని 33.5% అప్పు అధికంగా చేశారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని కొనసాగుతాయని అంతకుమించి పథకాలు అమలు చేస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. చేయూత, ఇబీసీ నేస్తం, అమ్మ ఒడి, ఆసరా వంటి ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నయా అని ప్రశ్నించారు. ఎవరికన్నా డబ్బులు జమ అయ్యాయా అని ప్రజలను అడగ్గా మా ఎవరికి పడలేదని ప్రజలు



జవాబు ఇచ్చారు. మరి ఏమీ పడకుండానే రూ.1,72, 1200 కోట్లు గత నేల వరకు ఈ ప్రభుత్వంలో చేశారని తెలిపారు. మొత్తం దోచుకొని దాచుకొని మూడు హెలికాప్టర్లో కొనుక్కున్నారని ఒకటి చంద్రబాబు నాయుడుకి రెండవది నారా లోకేష్ నాయుడుకి మూడోది పవన్ కళ్యాణ్ నాయుడుకి కొత్త హెలికాప్టర్లు కొన్నారని తెలిపారు. ప్రతి నిరుద్యోగికి రూ.3000 చొప్పున సంవత్సరానికి రూ 36000 ఈ నాలుగు నెలల్లో రూ 12,000 మొత్తం కలిపి రూ.48000 వేలు చంద్రబాబు బాకీ ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ కంచి కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రావణమాస పూజలు శనివారం నాటికి రెండవ రోజు కు అద్దేపల్లి గ్రామానికి చెందిన మద్దుల చంద్ర కిషోర్-నళిని దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో పాదారవింద పారాయణ, కంచి కామాక్షి అమ్మవారి అర్చన భక్తిశ్రద్ధలతో నిర్వహిఀచారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ అయోధ్య ,మధురమాయ,కాశి,కంచి, అవంతిక, పూరి,ద్వారవతీ,





ఛైవసప్త మోక్షదాయక అన్నారు. ఋషులు ఈ ఏడు నగరాలను మోక్షపురాలుగా నిర్ణయం చేసినారు. అటువంటి కంచి కామాక్షి అమ్మవారి పూజ శ్రావణమాసంలో పవిత్రమైంది అని తెలియ జేశారు. కార్యక్రమంలో తూనుగుంట్ల కన్యాకుమారి, దర్శి శశికళ,మాటూరు స్వరూప రాణి,పెనుగొండ నాగరాజ కుమారి,మాటూరు గృహలక్ష్మి,తూనుగుంట్ల ఝాన్సీ రాణి, మానేపల్లి శైలజ కుమారి,బొమ్మిశెట్టి శ్రీవాణి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





# పి4 పథకంలో బాపట్ల జిల్లా ఆదర్శంగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ వెంకటమురళి**

**చీరాల కుప్పడం పట్టు చీరతో జిల్లా ఖ్యాతి చాటి చెప్పాం**

**ఓడరేవు, సూర్యలంక బీచ్‌ల వద్ద ఓడిఓపి స్టాల్స్ ఏర్పాటు**

**చీరాలలో అన్ని శాఖల అధికారుల సమీక్షలో కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే మాలకొండయ్య**

**సూర్య ప్రతినిధి బాపట్ల:**

పి4 కింద గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేలా ఆర్థిక చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4, సూర్య ఘర్, చేనేతల అభివృద్ధి అంశాలపై చీరాల నియోజకవర్గం స్థాయి సమావేశం మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగింది. "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య కలిసి స్థానిక చేనేత కళాకారులను ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్‌ను చీరాల శాసనసభ్యులు, చేనేత కార్మికులు కలిసి ఘనంగా సన్మానించారు. చేనేత కళాకారుల నైపుణ్యంతోనే కుప్పడం చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించిందని, అందుకే ఈ అవార్డును చేనేత కళాకారులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ముందుగా మెప్మా పరిధిలోని 30 డ్వాక్రా సంఘాలకు రూ.6కోట్లు రుణాలు, వెలుగులోని 40 డ్వాక్రా సంఘాలకు రూ.ఏడు కోట్లు రుణాలను చెక్కుల రూపంలో కలెక్టర్ పంపిణీ చేశారు. చీరాల నియోజకవర్గంలో 8,405 బంగారు కుటుంబాలు ఉండగా, 4,400 కుటుంబాలకు 402మార్గదర్శిలను అనుసంధానించామన్నారు. మిగిలిన నాలుగువేల కుటుంబాలకు మార్గదర్శిలను గుర్తించాలన్నారు. చేనేతల ఆర్థిక అభివృద్ధికి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. మానవతా దృక్పథంతో చేనేతలందరికీ ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు. పర్యావరణానికి ఎలాంటి నష్టం లేని సౌర విద్యుత్ కొరకు రుణాలు ఇవ్వాలన్నారు. 1,695 దరఖాస్తులు రాగా, 327 యూనిట్లు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి ప్రోత్సాహం అందించాలన్నారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయ గుర్తింపు, అవార్డు లభించడంతో చేనేత రంగం మరింత అభివృద్ధి కానుందని కలెక్టర్ చెప్పారు. కుప్పడం చీరాల ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు బాపట్ల, చీరాల, ఓడరేవు, సూర్యలంక బీచ్‌ల వద్ద ఓడీఓపి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. స్కానర్ ఏర్పాటు ద్వారా చీరాల కుప్పడం చీరల చరిత్ర తెలుసుకునేలా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తామన్నారు. ఈ క్రమంలో చీరాల మండలం దేవంగిపురిలో 26 ఎకరాల విస్తీర్ణంలోని హ్యాండ్లూమ్ పార్క్‌ను హ్యాండ్లూమ్ ఎం ఎస్ ఎం ఏగా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి అంగీకరించిందని కలెక్టర్ తెలిపారు. చేనేత రంగానికి ప్రోత్సాహాన్ని ఇవ్వడం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు.

**చేనేతకు వెన్ను దన్నుగా కూటమి ప్రభుత్వం**
**– ఎమ్మెల్యే మాలకొండయ్య**

చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి రుణాలతో ఆదుకోవాలని చీరాల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య తెలిపారు. కుప్పడం చీరలకు జాతీయ అవార్డు రావడం జిల్లా ప్రజలకు గర్వకారణం అన్నారు. అలాంటి చేనేతల వృత్తికి అవసరమైన రుణాలు విరివిగా అందించాలన్నారు. ఆంక్షలతో రుణాలు ఇవ్వకుండా నేతన్నలను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. చేనేత సొసైటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. సూర్య ఘర్ పథకం కింద ఆగస్టు 15వ తేదీలోగా వెయ్యి గృహాలకు సౌర విద్యుత్ అందించాలన్నారు. పి4 విధానంలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్నా నని చెప్పారు. అత్యంత నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు ముందుకు రావాలన్నారు. ఉదారస్వభావంతో వారిని ఆదుకోటానికి, మార్గదర్శిల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు. మీ వంతు సాయం అధికారులు అందించాలన్నారు. ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, చేరాల మున్సిపల్ చైర్మన్ ఎం. సాంబశివరావు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, చేనేత జౌళి శాఖ ఏడి రఘునంద, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోవా సీఎం, గవర్నర్ లను మర్యాదపూర్వకంగా కలసిన బత్తుల వెంకటేష్ యాదవ్



పొదిలి, మేజర్‌న్యూస్: గోవా గవర్నర్ కే.అశోక్‌గజపతిరాజు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, విజయనగరం ఎమ్మెల్యే అశోక్ గజపతిరాజులను గోవాలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల వెంకటేష్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**– పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిఐ**




ముండ్లమూరు, మేజర్ న్యూస్: యువత మత్తు పదా ర్థాలకు అలవాటు పడి జీవి తాలు నాశనం చేసుకోవద్దని, క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నతస్థితికి చేరు కొని తల్లిదండ్రుల కన్న కల లను నెరవేర్చాలని దర్శి సీఐ రామారావు సూచించారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం సిఐ రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను సిఐ పరిశీలించారు. సూచనలను సలహాల ను సీఐ సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ





కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రోద్బలంతో మండలంలోని ఐరసలగుండం గ్రామానికి చెందిన రాచమళ్ళ వీరారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో వైద్యం పొందారు. ఇందుకుగాను సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.85 వేల చెక్కును శనివారం టిడిపి మండల అధ్యక్షులు మోరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వరికూటి రామిరెడ్డి, సూరి , పరిటాల సుబ్బయ్య చేతుల మీదుగా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మోరబోయిన బాబురావు , గొట్లగట్టు సర్పంచ్ పెరికి సుఖదేవ్, నాయకులు కనకం నరసింహారావు, శానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, కుందూరు కాశిరెడ్డి, కె నాసరయ్య, కోనంకి సాల్మన్, కాటం రాజు, పి సుబ్బయ్య, వరికూటి వెంకటరామిరెడ్డి, సప్పిడి రాహుల్, కొల్లా కోటేశ్వరావు, చెరుకూరి చన్నకేశవులు, పామిడి శివ, గుత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావైద్యుడికి దక్కిన మార్కెట్‌యార్డ్ చైర్మన్ పదవి

**ఎమ్మెల్యే కందుల సహకారంతో మొదటిసారి ఏఎంసి పీఠాన్ని అధిష్టించిన ఇమాంసా**

**ముస్లిం మైనార్టీ వర్గానికి దక్కిన అరుదైన గౌరవం**

**అభినందిస్తున్న పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల నాయకులు, ప్రజలు**




పొదిలి, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలం గొట్లగట్టు పంచాయితీలోని నాయుడుపేట గ్రామంలో పుట్టిన డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ అటు ప్రజాసేవలో ఇటు రాజకీయ రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. 2024 ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు పొదిలి మండలంలో చేపట్టిన యాత్రల విజయవంతానికి ఇమాం సాహెబ్ తనదైన పాత్ర పోషించి అందరి చేత శభాష్ అనిపించు కున్నారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మృదు స్వభావి, నిగర్వి, మనసున్న మంచి వ్యక్తి,ప్రజా సేవకుడు, ప్రజా వైద్యుడు అయిన మాజీ ఎంపీటీసీ, యూనిట్ ఇన్చార్జి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్‌కు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి వచ్చేందుకు సహకరించారు. దీంతో పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల నాయకులు, ముస్లిం మైనార్టీలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తే, పార్టీలో గుర్తింపుతో పాటు పదవులు వస్తాయనేందుకు ఇమాం సాహెబ్‌కు వచ్చిన పదవే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా అధికారికంగా డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

# ఆగస్టు 20 నుంచి ఒంగోలులో ప్రజాకళా ఉత్సవాలు

**విజయవంతం చేయాలంటూ ఏపి ప్రజానాట్యమండలి పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆగస్టు మాసంలో ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆగస్టు 20 నుండి 25 వరకు ప్రజా కళా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్. రామకృష్ణ పేర్కొన్నారు. ఈ ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించడం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెయ్యి మంది కళాకారులు, 100 గొంతుకలు నినాదంతో ఈ ప్రజా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా కళా ఉత్సవాలకు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం నుండి తిరుపతి, కర్నూలు తో పాటుగా రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి దాదాపు 1000మంది కళాకారులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రజా కళా ఉత్సవాలకు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.






# తెలుగోడి ఆరాధ్య దైవం ఎన్టీఆర్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్ : తెలుగోడి ఆరాధ్య ధైర్యం ఎన్టీఆర్, తరాలు మారినా పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు కొనియడారు. శనివారం మండల కేంద్రమైన పెద్దదోర్నా లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు దేవదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు, ముఖ్యనేతలు హాజరయ్యారు. ముందుగా స్థానిక పెట్రోల్ బంక్ నుండి మంత్రులు, జిల్లా శాసనసభ్యులు ర్యాలీగా బయలుదేరారు. టిడిపి కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీగా బయలుదేరి శ్రీశైలం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ ఆవరణలో సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షునిగా ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, తెదేపా పరిపాలనలోనే వెలుగొండ ప్రాజెక్టు అభివృద్ధి జరిగిందని, గత పాలకులు వెలుగొండ ప్రాజెక్టు పూర్తయ్యిందని జాతికి అంకితం చేసి వెళ్లారని, తీరా అక్కడ చూస్తే మొండిగోడలు దర్శనం ఇచ్చాయని, ఇంకా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే టిడిపితోనే సాధ్యమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని తెలియజేశారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి విద్యార్థులకు నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పథకాలు నిర్వహించిన టిడిపి ప్రభుత్వం అని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అందరూ ఎమ్మెల్యేలు ప్రతి ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే దీపం పథకం కింద ప్రతి ఒక్కరికి గ్యాస్ సిలిండర్లా నగదును వారి అకౌంట్‌లోకి జమ చేయడం జరుగు తుందని తెలియజేశారు. అలాగే రెండో దీపం పథకం కూడా ఇస్తామని తెలియజేశారు. త్వరలో ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని మన ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్లో ఇచ్చిన హామీల మేరకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో గిరిజనుల గూడాలలో కరెంటు లేదని తెలపడంతో వారికి గూడెంలలో కొన్ని గిరిజన తండాలలో సోలార్ ద్వారా కరెంట్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. యడవల్లి గ్రామంలో సబ్ స్టేషన్ కావాలని వినతిపత్రం అందజేయగా సభా ప్రాంగణంలో స్పందించిన మంత్రి లోడ్ అవసరం అనుకుంటే సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎరిక్షన్ బాబు కోరిక మేరకు ఎర్రగొండపాలెంలో విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎన్నో జరిగాయని తెలియజేశారు. కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని, తెలుగుదేశం పార్టీని స్థాపించి, పట్వారి వ్యవస్థను రద్దుచేసి పేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో స్వర్గీయ ఎన్.టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి, కిలో రూపాయి బియ్యం పథకాన్ని పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడు అని, అలాంటి మహనీయుడు విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేశారు. అదే రీతిలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదే రీతిలో పేద ప్రజల కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, మండల టిడిపి అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకటమురళి, సర్పంచ్ చిత్తూరి హారిక, బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మహబూబ్ సాహెబ్, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, వల్లపు నేనీ కాశయ్య, మాజీ సర్పంచ్ వెచ్చా హరిగోపాల్, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, దేవయ్య చంటి, నాగేంద్రబాబు, రావికింది నరసింహారావు, కర్రేవుల రాజేంద్ర, గాలి తాతిరెడ్డి, కటికల దానం, ఎలకపాటి చెంచయ్య, కటికల శ్రీనివాసులు, అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, తదితర నాయకులు, ఎర్రగొండపాలెం పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్గిల్ విజయం భారత సైనిక సౌర్యానికి నిదర్శనం

### యుద్ధ మృత వీర జవాన్లకు కార్మిక శాఖామంత్రి సుభాష్, ఎమ్మెల్యే కందుల ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: కార్గిల్ విజయ్‌దివస్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమికొట్టి, 1999 జులై 26న 'ఆపరేషన్ విజయ్'ను విజయ వంతంగా పూర్తిచేసిన సైన్యానికి కార్గిల్ విజయ దినోత్సవ వందనాలు అని అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాలను పునఃప్రాపించడంలో భారత సైన్యం చూపిన ధైర్యం, వ్యూహం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఆపరేషన్ విజయ్ విజయవంతం కావడంలో ఉన్నత స్థాయి నాయకత్వం, సమిష్టి శక్తి, సైనికుల త్యాగం ప్రధాన పాత్ర పోషించాయి.

## ఎరిక్షనే మీ నాయకుడు


**మొదటి పేజీ తరువాయి** మార్చబోతున్నాయని చెప్పుకోవాలి. మంత్రి చేసిన వ్యాఖ్యలు, పార్టీ పట్ల ఆయన చూపిన ఆవేశం శ్రేణుల్లో నూతన జోష్ రేపాయి. ఎరిక్షన్ బాబు వెంటే నడవండి. పార్టీలో గెలిచేది చిత్తశుద్ధి కుట్రలు కాదు. 2029లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలంటే మీ లోయలన్నీ వదిలేసి ముందుకు రావాలని ఆనం రామనారాయణరెడ్డి చివరి మాటలు సభకు ముగింపు కాదు.. ఉద్యమానికి శంఖారావం అయ్యాయి. మీరంతా ఆయన్నే నమ్మండి. ఆయన ఆత్మగౌరవానికి ప్రతీక అని హితవు పలికారు.

## గిరిజన మహిళలను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయింపు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు రామకృష్ణాపురం గిరిజన కాలనీ ముగ్గురు మహిళలను శుక్రవారం అర్ధరాత్రి తర్వాత గతంలో జరిగిన తల్లి కూతుర్ల మధ్య జరిగిన వ్యక్తిగత గొడవ తోపులాటలో జగన్నాథం శేషమ్మ మహిళా కింద పడిపోయి చేయి విరిగింది అని 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసి సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా స్థానిక ఎస్సై రెండు వాహనాల ద్వారా పది మంది మగ పోలీసులతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు.విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు అజయ్‌కుమార్ జివిబి కుమార్‌లు ఇద్దరు ఆ కాలనీ గిరిజనులతో కలిసి పోలీస్ వాహనాల అడ్డుకున్నారు. అర్ధరాత్రి ఆడ వాళ్ళని ఏంనేరం చేశారని వారిపై ఎందుకు అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్ తర లిస్తున్నారని ఎస్సై అంకమ్మను ప్రశ్నించారు. శనివారం ఉదయం పోలీస్ స్టేషన్ తీసుకొస్తామని సరెండర్ చేస్తామని ఎంత చెప్పినా పోలీస్ అధికా రులు వినలేదని, మారణ ఆయుధాలతో మల్లవరపు లలిత మాలికల శిరీష మాణికుల సుజాత మహిళలు దాడి చేశారని అందుకే వారిపై 307 కేసు నమోదు చేశామని పేర్కొన్నారని, గిరిజన మహిళలపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు.పోలీసు వైఖరిపై ఆగ్రహిం చిన గిరిజనులు గ్రామ రైతులు కూలీలతో కలిసి శని వారం మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్లో ముట్టడించారు. అక్రమ అరెస్టులు ఖండిస్తూ తమ నిరసనను తెలిపారు. అక్రమ కేసులు అమాయక గిరిజన మహిళలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణను తక్షణమే ఆపాలన్నారు. గిరిజన మహిళలు ఏం నేరం చేశారని 307 కేసు పెట్టారని,పోలీ సులను ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుపట్టారు. గిరిజన మహిళలపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ ఆందోళనలో పోలీసుల వెనక్కి తగ్గి 307గా ఉన్న సెక్షన్ ని 326గా మార్చినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్,కరేడు గ్రామ జేఏసీ నాయకులు మిరియం శ్రీనువాసలు, బత్తుల రమణారెడ్డి, అజిత్ కుమార్‌రెడ్డి, మధు సూదన్‌రెడ్డి, దగ్గుమాటి సీతారామరెడ్డి, పీతా రామకృష్ణ, మాజీ సర్పంచ్ కృష్ణారావు, పాలేటి సిసింద్రీ, ఎండ్లూరి శివకుమార్,వైయస్సార్సీపి మండలఅధ్యక్షుడు ఎన్.పోతురాజు, లీగల్ అడ్వైజర్ ముప్పవరపు కిషోర్, అధికార ప్రతినిధి వెలిచెర్ల ధనకోటి, గంగిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, నియో జకవర్గ కార్యదర్శి బూసి సురేష్, హనుమారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్.మోహన్, కే.నాంచార్లు, గిరిజన సంఘం నాయకులు కత్తి బాల కోటయ్య, రామకృష్ణాపురం గిరిజన మహిళలు కత్తి సుజాత, కత్తి శిరీష, మానికల పద్మ, రాచూరి విజయ లక్ష్మి, మల్లవరపు శేషమ్మ, రాపూరి విజయ, యేసు రాణి, గిరిజన సంఘం నాయకులు పొట్లూరు రవి, వేసం విజయ్, చేవూరి రాంబాబు, జంపని మహేష్ పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘాలకు రూ.7 కోట్ల చెక్కును అందజేసిన కలెక్టర్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాల్ కార్యాలయంలో జరిగిన జరిగిన సమీక్ష సమావేశంలో బ్యాంకు లింకేజీకి సంబంధించి చీరాల మండలం 18 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 50 లక్షలు, వేటపాలెం మండలం 22 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 50 లక్షలు మొత్తం 40 స్వయం సహాయక సంఘాలుకు 7 కోట్ల రూపాయలు మన బాపట్ల జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి చేతుల మీదగా అందజేశారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్‌కి సంబంధించి విత్తనాలు కూడా చీరాల మండలంకి 276 అలాగే వేటపాలెం మండలంకి 142 మొత్తం 418 ప్యాకెట్స్ పంపిణీ చేయటం జరిగింది. అనంతరం ప్రభుత్వాన్ని చేసిన రుణాలు సంబంధించి చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ వెలుగు పి.డి కే.శ్రీనివాసరావు ఆర్.డి.ఓ చంద్రశేఖర్ ఎస్బిఐ బ్యాంకు ప్రతినిధి శివ కృష్ణ, డీపీఎం రవీంద్రబాబు, ఏరియా కోఆర్డినేటర్ సనీత, చీరాల మండలం ఏపీఎం కే.మధు సూదనరావు, వేటపాలెం ఏపీఎం కే.అంజి బాబు, సీసీలు శ్రీను, వేణు, బుజ్జి, కవిత, అనురాధ, విజయలక్ష్మి, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## ఎరుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా శివన్నారాయణ




వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఎరుకుల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షునిగా వేమూరుకు చెందిన బాలగెస్ శ్రీమన్నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఎరుకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాకే చిరంజీవి నుండి నియామక పత్రం అందుకున్నారు. ఎరుకుల సంక్షేమ సంఘం లో క్రియాశీలకంగా ఉండే శివన్నారాయణ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఎరుకుల వారి సమస్యల పరిష్కారం కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శివన్నారాయణ జిల్లా అధ్యక్షుడిగా నియామకం పట్ల పలువురు ఎరుకుల సంఘం ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## ఇంచార్జ్ ఎంఈఓ - 1గా శివబాబు



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: ఇంచార్జ్ ఒకటవ మండల విద్యాశాఖ అధికారిగా ఎస్ వి శివ బాబు బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు మండల విద్యాశాఖ అధికారి ఉయ్యూరు వెంకటేశ్వరరావు పదవీకాలం పూర్తయి సంవత్సరం అయ్యింది. అప్పటినుండి ఖాళీగా ఉన్న స్థానంలో శనివారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహి స్తున్న ఎస్వీ శివ బాబు ఒరిజినల్ జాయింట్ డైరెక్టర్ ఆదేశా నుసారం ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి 01 గా బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది శివ బాబుకు అభినందనలు తెలిపారు.



## కొర్రపోలు, నల్లగుంట్ల గ్రామాల్లో ఎక్సైజ్ బృందం తనిఖీలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపోలు, నల్లగుంట్ల గ్రామాలలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ విభాగం, మార్కాపురం సిబ్బంది, ఇఎస్‌టిఎఫ్ బృందం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎటువంటి నాటుసారా సంబంధిత పదార్థాలు కేసులు లభించలేదు. అనంతరం ఆయా గ్రామాలలో పాత నేరచరిత గల వ్యక్తుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించగా, ఎటువంటి అనుమానాస్పద విషయాలు లభించలేదు. పెద్ద దోర్నాల గ్రామంలో నాటు సారా నిర్మూలనకు అవగాహన కల్పించేందుకు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాటుసారా వల్ల ఆరోగ్యానికి, కుటుంబాలకు, ఆర్థికంగా కలిగే నష్టాల గురించి వివరించారు. అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడితే వారిపట్ల ఇప్పటికే నిఘా ఉంచామని పద్ధతి మార్చుకొని పక్షంలో జైలుకు పప్పుతామని నాటు సార కాచినా విక్రయించిన చట్టారీత్యా నేరమని, ధిక్కరిం చిన వారిపై కేసులు నమోదు చేసి కఠినముగా వ్యవహరి స్తామని హెచ్చరించారు. అందరూ సహకరించి నాటుసారా నిర్మూలనలో భాగం కావాలని ప్రజలను కోరుతున్నామని తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా జనసేన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో శుక్రవారం ప్రమాదవశాత్తు నక్క కోటయ్య ఉర్లమ్మ దంపతుల పూరి గృహం దగ్ధమైంది. జనసేన నాయకులు విన్నకోట సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని దద్దమైన గృహాన్ని పరిశీలించి బాధితులైన కోటయ్య ఉర్లమ్మకు జనసేన పార్టీ తరుపున రూ.16 వేల నగదు, మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్వు, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పూరి గృహం దగ్ధమైన నిరుపేద గిరిజనులైన నక్కా కోటయ్య, ఉర్లమ్మ దంపతులను ప్రభుత్వంతోపాటుగా స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంలో అన్నివర్గాలకు సంక్షేమం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషిచేస్తూ రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో తెలుగుదేశం అధిష్ఠానం పిలుపు మేరకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యలూరి వారిపల్లె, జినుగు వారిపల్లె గ్రామాల్లో నాయకులు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నికల హామీలు అమలు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, సమ్మన తిరపతయ్య, ముత్యాల వెంకటేశ్వరరెడ్డి, సమ్మన రమణయ్య, కె.వెంకటకొండయ్య, బోయిన మాలకొండయ్య, పి.సుకుమార్, కోటగిరి ప్రసాద్, స్థానిక కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పామూరులో విషాదం



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణాన్ని విషాదఛాయలు కమ్ముకున్నాయి. పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ప్రముఖ నాయకుడు ఇర్రి కోటిరెడ్డి తల్లి ఇర్రి కోటమ్మ (85) సంవత్సరాలు స్వర్గస్థులయ్యారు. శనివారం స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. సాదాసీదా జీవితం గడిపిన కోటమ్మ సమా జానికి ఆదర్శంగా నిలిచారు. ఎంతో ధైర్యంగా, సహనంగా, కుటుంబాన్ని ఏకతాటిపై నడిపిన ఆమె మృతి పట్ల పామూరు వాసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కోటిరెడ్డికి ఈ విషాద సమయంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు మద్దతుగా నిలుస్తున్నారు. ఇర్రి కుటుంబం పామూరు ముద్దుబిడ్డలతో సమానం. కోటిరెడ్డి మన నాయకుడు మాత్రమే కాదు ప్రజల మనసుల్లో నిలిచి పోయిన సేవాభావం కలిగిన నేత. ఆయన తల్లి మృతి పట్ల తెలుగుదేశం పార్టీ తరఫున తీవ్ర సంతాపం తెలుపుతున్నామని పార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. పామూరు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, నాయకులు తరలి వచ్చి కుటుంబాన్ని పరామర్శిస్తున్నారు. మృతదేహాన్ని వారి స్వగృహంలో ప్రజల దర్శనార్థం ఉంచారు. నేడు పామూరు స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పిచ్చికుక్క కాటుకు వృద్ధుడి మృతి



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కోలలపూడి గ్రామంలో శనివారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గాలి ఏసులు (65) అనే వృద్ధుడు పిచ్చికుక్క కాటుకు గురై, కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ ఉదయం (6 గంటల సమయంలో) మృతి చెందారు. ఇప్పటికే సుమారు 20 రోజుల క్రితం అదే కుక్క గ్రామంలో 12 మందిని కరిచినట్లు సమాచారం. అయినప్పటికీ సంబంధిత వైద్యాధికారం లేదా పశువైద్య శాఖ నుంచి ఎటు వంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ స్తులు ఇంకా భయంతో ఉన్నారు. ప్రభుత్వం దీనిపై స్పందించి, మృతుడి కుటుంబానికి తగిన పరిహారం, గ్రామంలో ఆరోగ్య చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## మండలంలో గ్రీవెన్స్ డే

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి సర్కిల్ పరిధిలోని కొండేపి, మర్రిపూడి, పొన్నలూరు పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను గురించి శనివారం కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ గ్రీవెన్స్ డే నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబ పరంగా సమస్యలు లేకుండా చూసుకోవాలని, పిల్లల చదువుపరంగా జాగ్రత్త వహించాలని, ఉద్యోగ పరంగా ఏదైనా సమస్యలు ఉన్న శాలరీ సంబంధించిన సమస్యలు ఉన్న అటువంటి సమస్యలను ప్రకాశం జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారం చేస్తాననీ తెలపడం జరిగింది.



## ప్రజాబంధు ప్రగడ కోటయ్య

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజాబంధు ప్రగడ కోటయ్య వ్యక్తిగతంగాను రాజకీయంగాను ఆదర్శప్రాయుడని చేనేత నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు కొనియాడారు. శనివారం ప్రగడ కోటయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రగడ కోటయ్య విగ్రహాన్నికి చేనేత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కౌతరపు వెంకట నాంచారరావు, న్యాయవాది జొన్నాదుల శ్రీనాగరాజు, రేపల్లె పద్మశాలి అధ్యక్షులు మునగాల నాగేశ్వరావు, రాచాబత్తుని శ్రీనివాసరావు, అవ్వారు శ్యామసుందరావు, కున్నేర్ల సుబ్బారావు, యంగల సంజీవయ్య, అడిగోపుల చాముండి ప్రసాదు, పట్టెం లీలకృష్ణ, బట్టు వెంకటేశ్వరావు, అడిగోపుల రెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ జరిగినది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పర్చూరు వైద్యాశాల సూపరింటెం డెంట్ డాక్టర్ సౌమ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి గర్భిణి స్త్రీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం 14 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ జరిగినది. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు శ్రీనివాసరావు, సభ్యులు పంబి సదానంద రెడ్డి, కోటా శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో ప్రజలు బెంబేలు



నగరం, మేజర్‌న్యూస్: వీధి కుక్కల బెడద అధికంగా ఉండటంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. రహదారుల వెంట నడవాలన్నా, వాహనాలపై తిరగాలన్నా ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వీటిని అదుపు చేసే అధికారులెవ్వరూ కన్పించకపోవటంతో ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. మండల పరిధిలోని కట్టవ గ్రామంలో చిన్నపిల్లల వెంట పడి మరీ కరుస్తున్నాయి. వాహనాలపై వెళ్తున్నా వారి వెంట పడి మరీ పరుగులు పెట్టిస్తున్నాయి. గ్రామంలోని కోళ్ళు, గొర్రెలు, పశువులపై దాడిచేసి చంపేస్తున్నాయి. ఇళ్ళలోని తినుబండారాలు ధ్వంసం చేయటం వాటికి పరిపాటైపోయింది. వీధి కుక్కల బెడద ప్రతి గ్రామంలో చోటుచేసికోవటం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.






# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వం

**హాస్టల్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు**

**రాయవరం గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా**

**డార్మెటరీ రూములు, టాయిలెట్లు, వంటగది, భోజన నాణ్యత తనిఖీ**

మార్కాపురం, మేజర్‌న్యూస్ : హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలసి శనివారం రాత్రి మార్కాపురం శివారులోని రాయవరం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. డార్మెటరీ రూములు, టాయిలెట్లు, వంటగదిని వారు తనిఖీ చేశారు. భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యేకంగా మంత్రి, కలెక్టర్ మాట్లాడారు. నీటి సమస్య ఉందని, శానిటేషన్ సరిగా నిర్వహించడం లేదని విద్యార్థులు ఈ సందర్భంగా వారి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. తక్షణమే ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట సబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ అర్జున్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, తహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు: మంత్రి స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని జిజిహెచ్‌ను మంత్రి సందర్శించారు. శుక్రవారం రాత్రి సింగరాయకొండ బాలుర వసతి గృహంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న 8వ తరగతి విద్యార్థి ఎస్. ఆంజనేయులును, ఈ నెల 21న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహంలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థి శివకుమార్‌లను పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదమేమీ లేదని వైద్యులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సింగరాయకొండ గృహంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి ఆంజనేయులును, ఈనెల 21న పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహం విద్యార్థి శివ కుమార్‌ను పరామర్శించడం జరిగిందని, వీరి ఆరోగ్య పరిస్థితి బాగుందని ఏమీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వీరికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. సంఘటనలు జరిగిన వెంటనే సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తక్షణం స్పందించి వీరికి మెరుగైన వైద్యసేవలు అందేలా జీజీహెచ్‌లో చేర్పించడం జరిగిందన్నారు. వసతిగృహాల్లో విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జీజీహెచ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు విజనరీ రాష్ట్రాభివృద్ధికి అవసరం: మంత్రి సుభాష్

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: చంద్రబాబు లాంటి విజనరీ ఉన్న నేత రాష్ట్ర అభివృద్ధికి ఎంతైనా అవసరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మండలంలోని చినమనగుండం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులో రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రం అందజేసి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. దొంగే దొంగ అన్నట్టుగా వైసిపి నాయకుల పరిస్థితి ఉందని, తెలుగుదేశం ప్రభుత్వం మోసపు హామీలు ఇచ్చిందని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి 3 వేలు పెన్షన్‌ను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 4 వేలకు పెంచామని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారి తల్లి అకౌంట్లో ప్రతి ఒక్క విద్యార్థికి 13 వేలు చొప్పున జమ చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మోరబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికి సుఖదేవ్, నాయకులు కనకం నరసింహారావు, శానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కుందూరు కాశిరెడ్డి,




కె.నాసరయ్య, కోనంకి సాల్మన్, కాటంరాజు, పి.సుబ్బయ్య, వరికూటి వెంకటరామిరెడ్డి, సప్పిడి రాహుల్, కొల్లా కోటేశ్వరావు, చెరుకూరి చన్నకేశవులు, పామిడి శివ, గుత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.





# పి4ను బాధ్యతగా తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. బంగారు కుటుంబాలకు ఉన్న ఆర్థికేతర అవసరాలను తీర్చుకోవటముపై అవగాహన కల్పించవచ్చున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యత తీసుకునేలా చూడాలని పిలుపునిచ్చారు.

**'పి-4'ను బాధ్యతగా తీసుకోవాలి: మంత్రి స్వామి**

మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం సాధికారత సాధించేలా అవసరమైన మార్గదర్శకులను గుర్తించాలని ఉద్యోగులకు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం ఉండకూడదు అన్నది ముఖ్యమంత్రి ఆలోచనగా తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ఆశయస్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

**మెరుగైన సమాజం కోసం: ఎంపి మాగుంట**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం ముఖ్యమంత్రి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. పి4 పథకంలో మార్గదర్శకులను ప్రోత్సహించాలని సూచించారు. నిబంధన మేరకు సి.ఎస్.ఆర్ ఫండ్స్ నుంచి కూడా మార్గదర్శకులు ముందుకు వచ్చేలా చూడాలన్నారు.

**జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించాం: కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఇప్పటివరకు 5434 మార్గదర్శకులు ముందుకు వచ్చి 31,367 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని కుటుంబాలను దత్తత తీసుకునేలా మార్గదర్శకులను గుర్తించడంపై దృష్టి పెట్టామన్నారు. ఈ దిశగా ఇప్పటికే పరిశ్రమలు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు విద్యాసంస్థలు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పి-4 పథకం యొక్క లక్ష్యాలను, ఉద్దేశాన్ని స్వయంగా తాను వివరించానన్నారు. ఒంగోలు, సంతనూతలపాడు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, బిఎన్ విజయ్ కుమార్, ముత్తుమల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జిలు ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పీ - 4 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పేదరికం లేని సమాజ ఆవిష్కరణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రజాప్రతినిధులుగా తాము కూడా ఆదర్శవంతమైన 'మార్గదర్శకులు'గా నిలుస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, అన్ని నియోజకవర్గాల పీ-4 స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ శ్రీనివాసరావుకు అంతిమ వీడ్కోలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఏ ఐ ఎఫ్ టి యు(న్యూ)నాయకులు సిపిఐ (యం.యల్) రేపల్లె ప్రాంత నాయకులు శ్రీనివాస రావుశనివారం తెల్లవారుజామున రాజోలులో మరణించగా ఆయన భౌతికకా యాన్ని భట్టిప్రోలు లోని రెండవ కుమారుడు సూర్యనారాయణ నివాసానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీనివాసరావు కు భార్య,ముగ్గురు కుమారులు ఉన్నారు.కామ్రేడ్ శ్రీనివాసరావు చిన్ననాటి నుంచి అమరజీవి కామ్రేడ్ కస్తూరి కుటుంబరావుప్రభావంతో సొంత బాబాయి కమ్యూనిస్టు నాయకులు, గుంటూరు,ప్రకాశం జిల్లాల్లో గుర్తింపు పొందిన చేనేత కార్మిక నాయకులు కామ్రేడ్ దొంతి నాగయ్య,కామ్రేడ్ ఘంటా సీతారామయ్య,కామ్రేడ్ ముత్తిరెడ్డి శ్రీరాములు నాయకత్వంలో పనిచేసారు.చిన్ననాడే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది,ముఖ్యంగాచేనేత కార్మికుల,రైతు కూలీల,పీడిత ప్రజల సమస్యల కోసం పనిచేసిన శ్రీనివాసరావు నిర్భంధాన్ని శ్రీనివాసరావు జైలు జీవితాన్ని గడిపారు.చివరి వరకు నిరంతర ప్రజా ఉద్యమాల లో కొనసాగిన ధన్యజీవి.శ్రీనివాసరావు మరణం పట్ల సిపిఐ (యం.యల్)ఏం ఐ ఎఫ్ టి యు(న్యూ)జోహార్లు తెలియజేస్తూ, తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.శ్రీనివాసరావు కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని,ప్రగాఢ సానుభూతి నుంచి తెలియ జేశారు.శ్రీనివాసరావు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారిలో రైతుకూలి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మండవ శోభా రాణి,ఎంఎస్ నాగరాజు,ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్రివాద వెంకట్రావు,కూరపాటి కోటేశ్వరరావు,కొతరపు సీతారామయ్య,ఒ.పిడిఆర్ రాష్ట్ర నాయకులు వి.హనుమంతరావు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ,ఏ.పి.చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,కె.పార్థ సారథి,వివిధ ప్రజాసంఘాల నాయకులున్నారు.



## గర్భిణీలను జాగ్రత్తగా చూసుకుందాం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వివేకానంద కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ లో రోటరీ కోశాధికారి కొత్త సుబ్బారావు సౌజన్యంతో గర్భిణీ స్త్రీలను జాగ్రత్తగా చూసుకుందాం అనే నినాదంతో గర్భిణీ మహిళలకు పౌష్టిక ఆహారం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ రాగులు సజ్జలు, జొన్నలు తదితర చిరుధాన్యాలనే కలగలిసిన పౌడర్లు బిస్కెట్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని, కావున మీరందరూ కూడా ప్రెగ్నెన్సీ సమయంలో ఎంత ఆనందంగా ఉత్సాహంగా ఉంటే, మీకు పుట్టే బిడ్డ కూడా అంతే ఆనందంగా ఉత్సాహంగా ఉంటారు అని, మీరు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, వైద్యులు సలహాలను తూచా తప్పకుండా పాటించాలని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల తరఫున తల్లులకు పుట్టబోయే బిడ్డలకు శుభాశీస్సులు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ రోటరీ సభ్యులు ఇ. హరిబాబు, బుర్లె రామ సుబ్బారావు, జెవి కృష్ణారావు, ఎం సుధీర్ కుమార్, కొల్లా శ్రీనివాసరావు, ఎల్. పి కుమార్, శివరామకృష్ణ, కోళ్లపూడి బాలాజీ, టి.మల్లికార్జున రావు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక కుటుంబాలను దత్తత తీసుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పి4 సర్వే గ్రామసభ శనివారం తూమాడు గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి జెబినా ఆధ్వర్యంలో చేపట్టారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పెద్దలకు గ్రామస్తులకుతో మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎంతమంది పేదరికంతో ఉండి బాధపడుతున్నారో వారిని గుర్తించి వారిని దత్తతు తీసుకొని ఎన్నారై దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి పేదరిక కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. గ్రామాలలో పేదరికం తొలగించేందుకే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని దాతలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ గ్రామ సభలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, వెటర్నరీ అసిస్టెంట్ వెంకట్రావు, సచివాలయ సిబ్బందిని పాల్గొన్నారు.

## ఆదివారం కూడా కార్యాలయంలో సిబ్బంది సేవలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఈ నెల 27వ తేదీ ఆదివారం కూడా చెరుకుపల్లిలో ఉన్న విద్యుత్ కార్యాలయం పనిచేస్తుందని కార్యాలయంలో ఉన్న సిబ్బంది సేవలు అందిస్తారని విద్యుత్ శాఖ ఏడి సురేష్ బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, పిట్టలవారిపాలెం మండలాలలోని విద్యుత్ వినియోగదారులు తమ కరెంటు బిల్లులు, పాతబకాయిలు, లేక ఈనెల బిల్లులు కట్టుకునే ఆకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు

## ఆర్టీసీలో ఆన్-కాల్ డ్రైవర్ ఉద్యోగాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఏ.పి.ఎస్.ఆర్.టి.సి కనిగిరి డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేయుటకు ఆసక్తి గల డ్రైవర్ల నుండి దరఖాస్తులు కోరడమైనదని డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం శనివారం ఆర్టీసీ డిపో వద్ద ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల డ్రైవర్లు వారి డ్రైవింగ్ లైసెన్స్, సంబంధించిన పత్రాలను పట్టుకొని కనిగిరి డిపోలో సంప్రదించాలని కోరారు మరిన్ని వివరాలకు 9959225701, 7382890137 నంబర్లు సంప్రదించాలని తెలిపారు.

# ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై ఉక్కుపాదం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో వ్యాపార సముదాయాలపై, బార్ అండ్ రెస్టారెంట్ లపై, ఫ్యాన్సీ, హోల్ సేల్ ప్లాస్టిక్ దుకాణాలపై మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి సూచనల మేరకు సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ వారి గోడౌన్ నందు భారీగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల నందు సుమారు 3 టన్నుల ప్లాస్టిక్, సుమారు 2 లక్షల రూపాయల విలువ గల ప్లాస్టిక్ ను స్వాధీ నం చేసుకొని గుంటూరు లోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు తరలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నజీర్ మాట్లాడు తూ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే అనేక పర్యా యాలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై హోల్ సేల్ దుకాణదారులకు, వ్యాపార సము దాయాల యజమానులకు, పట్టణ ప్రజలకు, అవగాహన కల్పిస్తున్నప్పటికీ సదరు యజ మానులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. ఈ ఒక్కరోజే ఒక్క దుకాణంలోని ఈ విధంగా భారీ స్థాయిలో నిలవలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్థాలను గురించి ఎన్నోసార్లు అవగాహన కార్యక్రమాల ద్వారా బహిరంగ సభల ద్వారా సోషల్ మీడి యా ద్వారా, ప్రసార సాధనాల ద్వారా ప్రచారం చేసామన్నారు. భవిష్యత్ తరాల్లో దానివల్ల కలిగే తన సంభవాలను గుర్తి తెలియజేశామన్నారు. అయినను నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. భవిష్యత్తరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా దాని నిషేధంలో అందరం చేయి చేయి కలిపి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం దిశగా అడుగులు వేద్దాం అన్నారు. దుకాణాల నందు నిల్వలు ఉన్న ఎడల సదరు దుకాణాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులకు కూడాను వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఇ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ,సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

# డ్రోన్ కెమెరాతో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఎస్సై



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అధునా తన సాంకేతిక డ్రోన్ కెమెరా ఉపయో గించి స్టేషన్ పరిధిలో పరిసర ప్రాంతా లలో బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిని మరియు అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, కోడి పందె ములు నిర్వహించే వారిని డ్రోన్ కెమెరాని ఉపయోగించి చర్యలు తీసుకుంటామని ఎస్సై కె. తిరుపతిరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు, మరియు పేకాటలు ఆడిన యడల వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నం బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఆయన రోడ్ కెమెరా ఉపయోగించి పరిశీలించారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ జన్మదిన వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ షరీఫ్ జన్మదిన వేడుకలు శనివారం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి జబిన ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తోటి సిబ్బందితో జన్మదిన శుభాకాంక్షలు తెలియపరి చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జబిన మాట్లాడుతూ ఈ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షరీఫ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకో వాలని ఆకర్షించారు. అయితే చేసే పనిచోట విధులు సక్రమంగా నిర్వహించి ఆ సచివాల యం పరిధిలో మంచి పేరు ప్రతిష్టలు పొందాల న్నారు. జన్మదిన వేడుకలు జరుపుకున్న షరీఫ్ మాట్లాడుతూ తాను వావిలేటిపాడు గ్రామ సచివాలయంలో ఇంజనీ రింగ్ అసిస్టెంట్గా ఐదు సంవత్సరాలు చేపట్టిన మండల అధికారులతో పంచాయతీ రాజ్ అధికారితో కలిసి పనిచేయ టమే తన లక్ష్యంగా భావించాను అన్నారు. అలాగే ఇటీవల బదిలీలో తూమాడు గ్రామ సచివాలయంకు ఇంజనీరింగ్ అసిస్టెంట్గా ఇప్పుడు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని ఆయన సందర్భంగా తెలిపారు.



## కార్గిల్ అమరవీరులకు ఎన్‌సిసి క్యాడెట్స్ నివాళి

బాపట్ల, మేజర్‌న్యూస్: 1999 కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన భారతీయ సైనికుల ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరించుకుంటూ బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్స్ కార్గిల్ విజయ్ దివస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వద్ద నుండి చీల్ రోడ్డు సెంటర్ వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 1999లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత్ సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్‌ను ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ.హరిత, ఎన్.సి.సి కేర్ టేకర్ పి.నవభాను, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వరి, మహాలక్ష్మి, క్యాడెట్స్, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ మహిళలను అక్రమంగా అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గం: బుర్రా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని రామ కృష్ణాపురంకి చెందిన ముగ్గురు ఎస్టీ మహిళలను శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియో జకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీ మహిళలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, పరిశ్రమలకు కూటమి ప్రభుత్వానికి భూములు అవసరమైతే రైతులను ఒప్పించి వాళ్లు ఇస్తే తీసుకోవాలే కానీ ఇలా అరెస్టులు చేసి భయపెట్టి అర్ధరాత్రి పోలీసు లను పంపించి చేయించడం తగదని, కరేడు రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలు తారాస్థాయికి చేరుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు కాజేయాలని చూస్తుందని, అరెస్టు చేసిన మహిళలను వెంటనే విడు దల చేయాలని వాళ్ల మీద కేసులు ఏం లేకుండా చేయాలని ఈ అరెస్టును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.

## ట్రైనీ ఎస్సైగా అనుషా బాధ్యతలు స్వీకరణ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగంజాం పోలీసు స్టేషన్ ట్రైని సబ్ ఇన్‌స్పెక్టర్ గా సిహెచ్ అనుషా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ట్రైని ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ ఎస్సై రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్విస్‌లో ఘనంగా 26వ కార్గిల్ విజయ్‌దివస్




ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ పరాక్రమాన్ని రుచిచూపించిన రోజు జూన్ 26 1999. ప్రతి ఏడాది ఈ రోజున కార్గిల్ విజయ్‌దివస్ నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని శనివారం ఘనంగా నిర్వహించారు. అమరవీరులను స్మరించుకున్నారు.

## అమరవీరులను స్మరించుకున్న విద్యార్థులు, యాజమాన్యం
## కార్గిల్ పై ప్రత్యేక సెమినార్

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కార్గిల్ గురించి, దేశ సైన్యం గురించి ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. 34ఏ ఎన్ సీసీ బెటాలియన్ ఒంగోలుకు చెందిన సుబేదార్ మేజర్ పుష్పరాజ్ ప్రత్యేక సెమినార్ ఇచ్చారు. కార్గిల్ లో పోరాడిన తీరును ఆయన విద్యార్థులకు వివరించారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రిదేవి అమరవీరులకు నివాళులర్పించారు. సెమినార్ అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. కార్గిల్‌లో వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీహెడ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైకిల్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు

ఒంగోలు, మేజర్‌న్యూస్:సైకిల్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం నాడు సైకిల్ చోరీకి గురవడంతో పేపర్ బాయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం పేపర్ బాయ్ తంగిరాల యశ్వంత్ శనివారం నాడు పేపర్ పార్శిల్స్‌ను తీసుకొచ్చి వచ్చేందుకు సైకిల్‌ను బస్టాండ్ బయట ఉంచి లోపలికి వెళ్లాడు. పేపర్ కట్ట తీసుకొని బయటకు వచ్చి చూడగా సైకిల్ కనిపించలేదు. దీంతో బాధితుడు సైకిల్ చోరీపై ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బస్టాండ్ వద్ద సిసి కెమెరాలను పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

## ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ప్రగడ కోటయ్య110వ జయంతి సందర్భంగా మండలంలోని కనగాల గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు రాము, పంచమర్తి వీర రాఘవయ్య, మాచర్ల శ్రీను, శివరామకృష్ణ, అవ్వార్ కుమార్, షేక్ కరిమిళ్ళ, జన్నాదుల పూర్ణ, మంద్రు శీను, జంపాని రవికుమార్, ఆలా రాధాకృష్ణ యాదవ్, మాచర్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలను కలసిన ఇరిగినేని



పామూరు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిని గురువారం ఆంధ్రరత్న భవన్‌లో కనిగిరి నియోజకవర్గ సీనియర్ నేత, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి పార్టీని పునః శక్తివంతం చేసేందుకు అవసరమైన మార్గసూచనలు ఆమెకు వివరించారు. ఈ భేటీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా కూడా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఇతర పార్టీల బలాబలాలు, కాంగ్రెస్‌లో తరం మార్పుకు అవసరమైన విధానాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. వైఎస్ షర్మిల స్పందిస్తూ పార్టీ పునర్నిర్మాణానికి కొత్త తరం నాయకుల తోడ్పాటు ఎంతో అవసరం. మీరు చెప్పిన అంశాలపై త్వరలోనే సమీక్ష చేపడతాం అని హామీ ఇచ్చినట్టు ఇరిగినేని వెంకట నరసయ్య తెలిపారు.

## సమర్థ అధికారికి అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైద్యఆరోగ్యశాఖలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆహార కల్తిని నిరోధించడానికి నిరంతరం శ్రమిస్తున్న ఓ సమర్ధ అధికారి కృష్ణా జిల్లాకు బదిలీపై రావడం అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు నేడు విజయవాడ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో బూర్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌ని ప్రత్యేకించి అభినందించడం జరిగింది. డిపార్ట్ మెంట్ గౌరవాన్ని కాపాడుతూ హెడ్ క్వార్టర్ ఎఫ్‌సి అడ్మిన్‌గా, సేవలు అందిస్తూ నే మరోపక్క విధినిర్వహణలో రాజీ లేకుండా ఆహార కల్తి పై ఉక్కుపాదం మోపుతూ నిరంతరం శ్రామికుడిగా శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక చొరవ తీసుకుంటూ సమాజంలో సముచిత స్థానం పొందిన బూర్ల శ్రీనివాసరావు, కృష్ణాజిల్లాకు రావడం అభినందనీయమని వినుకొండ రాజారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు శివకుమార్, సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## 30న ఒంగోలులోని విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం : బిఆర్ గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన విద్యుత్ విధానాలను మార్చి వేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈరోజు అదే విధానాన్ని కొనసాగిస్తుందని, ఈ విధానాన్ని నిరసిస్తూ ఈనెల 30వ తేదీన ఒంగోలులో ఉన్నటువంటి జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బిఆర్ గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదానితో ఒప్పందం చేసుకుంటే, ఆరోజు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించినటువంటి తెలుగుదేశం పార్టీ ఈరోజు అదే ఒప్పందాన్ని కొనసాగిస్తుందని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసే ప్రక్రియలో భాగంగా ఈరోజు ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా ఉన్నటువంటి కూటమి ప్రభుత్వ నాయకులు ఈరోజు రాష్ట్ర మొత్తాన్ని ఆదానికి కట్టబెట్ట డానికి సిద్ధమయ్యా రని, వీరందరికీ రాష్ట్రంలో ఉన్న ప్రజల ప్రయోజనాల కంటే వారి వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమయ్యాయని అన్నారు. ఈరోజు విద్యుత్ భారం వలన రాష్ట్రంలో ఉన్న చిన్న, చిన్న పరిశ్రమలు మూతపడిపోతున్నాయని, రాష్ట్రంలో ప్రజల నెత్తిన ట్రూ అప్ చార్జీలు, ఎఫ్‌పిపిసిఏ చార్జీలు పేరుతో వినియోగదారుల ను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని, రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల పేరుతో పచ్చని పొలాలను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఈ చర్యలను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని, అదేవిధంగా ఈ విధానాలను అడ్డుకోనేందుకు ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ దేశంలో పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, తెలంగాణ లాంటి రాష్ట్రాలలో ప్రజల అభీష్టం మేరకు స్మార్ట్ మీటర్ల ప్రక్రియ ప్రభుత్వం నిలిపివేసిందని, ఏ ఫలితాలు ఆశించి ఈ రాష్ట్రంలో ప్రజలు వ్యతి రేకిస్తున్న స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ ప్రభుత్వం వేగవంతం చేస్తుందని ప్రశ్నించారు. ఈనెల 30వ తారీఖున చేపట్టబోయే విద్యుత్ సౌదా ముట్టడికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గౌస్ కోరారు.

## పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక పార్కువీధి ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చౌక్ సెంటర్ ఉర్దూ పాఠశాల, కృష్ణవేణి ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఎంఈఓ అబ్దుల్ సత్తార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్కువీధి ఆదర్శ పాఠశాలలో ప్రార్థన నిర్వహణ, విద్యార్థుల సంఖ్య, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, వర్క్ బుక్, నోట్ బుక్స్, ఉపాధ్యాయుల దైనందినిలు, పాఠ్య ప్రణాళికలు, నో బ్యాగ్ డే కార్యకలాపాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాల తయారీ విధానం, పాఠశాల పారిశుధ్య నిర్వహణ, వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కువీధి పాఠశాల ఉపాధ్యాయుల బోధనా శైలిని ఎంఈవో ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు చేరువగా, వృత్తాకార విధానంలో బోధనోపకరణాలను వినియోగించి శాస్త్రీయ అవగాహన పెంచుతున్న ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఆట పాటలతో ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన బోధనాభ్యసన పరంపరను మెచ్చుకుంటూ విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులలో తార్కిక నైపుణ్యాలను రాబట్టేందుకు సామాజిక అంశాలను ప్రస్తావిస్తూ, సాధారణ జ్ఞానాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా, పాఠశాలల్లోని పలు రికార్డులను, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర బయోమెట్రిక్ అథెంటికేషన్ ప్రక్రియను, దీర్ఘకాలిక గైరుహాజరు విద్యార్థుల వివరాలు, జవహర్ నవోదయ దరఖాస్తులను, విద్యా హక్కు చట్టంలోని 12(1)సి విద్యార్థుల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.వి.అరుణ, ఉపాధ్యాయులు రేష్మాభాను, వి.మార్క్, ఖాశింభాషా, శేఖర్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమ కాటు వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి
## ఫార్మసిస్ట్ రత్నకుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: దోమ కాటు వ్యాధులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఏపి ఫార్మసిస్ట్ యూనియన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ఫార్మసీ ఆఫీసర్ యం.పి రత్న కుమార్ సూచించారు. డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు పరిధిలోని త్రోవగుంట పొగాకు గూడెంలో మహిళలకు దోమలపై సమర భేరి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమలు కుట్టుడం వలన ఎలాంటి వ్యాధులు సంక్రమిస్తాయి, వాటి నివారణ చర్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. వర్షాకాల సీజన్‌లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి రాజు, తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రోద్బలంతో మండలంలోని ఐరసలగుండం గ్రామానికి చెందిన రాచమళ్ళ వీరారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో వైద్యం పొందారు. ఇందుకుగాను సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.85వేల చెక్కును శనివారం టిడిపి మండల అధ్యక్షులు మోరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వరికూటి రామిరెడ్డి, చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, సూరి, పరిటాల సుబ్బయ్య చేతుల మీదుగా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.